



2లో

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 06 గురువారం సంపుటి : 29 సంచిక : 56

# సమన్వయంతో పనిచేసి సీఎం పర్యటన విజయవంతం చేద్దాం






(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 8వ తేదీన మార్కాపురంకు విచ్చేయుచున్న నేపథ్యంలో, అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు.బుధవారం ఆమె, స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తో కలిసి పట్టణంలోని ఎస్వికెపి కళాశాలలో జిల్లా అధికారులతో సమావేశమై ముఖ్యమంత్రి పర్యటన ముందస్తు ఏర్పాట్ల పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా దినోత్సవ రాష్ట్ర స్థాయి కార్యక్రమం మార్కాపురంలో జరుగుతుంది అని,సదరు కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి విచ్చేయుచున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి కేటాయించిన విధులను తూచ తప్పకుండా పాటిస్తూ అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంచేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు, సభాస్థలంలో డయాస్, బ్యారికేడింగ్, విఐపి మరియు జనరల్ పబ్లిక్ పార్కింగ్ ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు.రాష్ట్ర స్థాయి కార్యక్రమం జరుగుచున్నందున ఇతర జిల్లాల నుండి మహిళా అచీవర్స్, వివిధ శాఖల హెచ్ఓడి ఈ కార్యక్రమానికి వస్తున్నందున,సీవారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి సందర్శించు స్థాల్స్ పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.సమావేశం లో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్,అడిషనల్ ఎస్పీ నాగేశ్వర రావు,ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు

### నగదు రహిత చికిత్స పథకం ప్రారంభించిన కేంద్రం



- నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ పివి కృష్ణారావు

అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 05) : రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు నగదు రహిత చికిత్సను అందించేందుకు ప్రత్యేక పథకాన్ని కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గట్కరి ప్రకటించారని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు తెలిపారు. ఈ పథకం కింద

2లో

## ఎమ్మెల్యే కందుల తో కలిసి సీఎం సభావేదిక ను పరిశీలించిన జిల్లా కలెక్టర్





అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 05) : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 8 వ తేదీన మార్కాపురం వస్తున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ గోపాల్ కృష్ణ, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ త్రివినాగ్, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తో కలిసి సభ వేదికగా ఎస్ వి కె పి కళాశాల

2లో

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(మార్చి 05): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం పట్టణంలో చోటు చేసుకుంది. వివరాలకు మండలంలోని గురిజేపల్లి గ్రామానికి చెందిన వెన్న వెంకటేశ్వర రెడ్డి (35) స్థానిక ఉపాధి కార్యాలయంలో క్షేత్ర సహాయకుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఉన్నారు. బుధవారం కార్యాలయానికి వస్తున్న సమయంలో మండలంలోని ఎలక చెట్టు వద్ద తన ద్విచక్ర వాహనాన్ని నిలుపుకొని ఉన్న సమయంలో వెనుక నుండి అతివేగంగా వచ్చిన వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రుని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో క్షతగాత్రుడిని నరసరావుపేట తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు... కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకం ప్రారంభించిన కేంద్రం

**మొదటి పేజి తరువాయి**

ఎవరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడితే చికిత్సకు అయ్యే ఖర్చులు గరిష్టంగా రూ 1.50 లక్షలు ప్రభుత్వమే భరిస్తుంది. ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న ఈ పథకాన్ని 2025 మార్చి నాటికి దేశవ్యాప్తంగా విస్తరించనున్నారు.హిట్ అండ్ రన్ కేసుల్లో చనిపోయే వారి కుటుంబాలకు 2 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా అందిస్తారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం కోసం ఆసుపత్రులకు తరలించే గుడ్ సమ్మరిటన్ల రివార్డు మొత్తాన్ని 5 వేల రూపాయల నుంచి 25 వేలకు పెంచుతున్నట్లు కేంద్ర రోడ్డు రవాణాహైవేల శాఖ మంత్రి నితిన్ గట్కరి తెలిపినట్లు కృష్ణారావు తెలిపారు.

... Enter to Learn - Leave to Serve ...
AKVK ONGOLE
ఆంధ్రకేసరి విద్యాకేంద్రం
జూనియర్, డిగ్రీ & పి.జీ. కళాశాల
(విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్, న్యూఢిల్లీకి అనుబంధము)
ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర, అంజయ్య రోడ్, ఒంగోలు. www.akvk.in
ఫోన్ : 08592-233077, 221349, సెల్: 83310 41187, 88, 89


PRIVATE COLLEGE
ఇంటర్మీడియట్ కోర్సులు: M.P.C, Bi.P.C, M.E.C, C.E.C, H.E.C, M.L.T
డిగ్రీ కోర్సులు: B.Sc, B.Com, B.C.A, B.A
పి.జి. కోర్సులు: M.Sc, M.Com
ANU Distance Education
HOSTEL Facility Available
BUS Facility Available
ఎగ్జిక్యూటివ్ కమిటి
అధ్యక్షులు : శ్రీ మండవ నాగేశ్వర రావు
ఉపాధ్యక్షులు : డా.లక్కిరెడ్డి సునీల్ కుమార్ రెడ్డి
కార్యదర్శి : శ్రీ పల్లాపు చెంచురామయ్య
సహకార్యదర్శి : డా. అబ్బరాజు అమృతవల్లీ దేవి
కోశాధికారి : శ్రీ కొండూరు రాజేష్
సభ్యులు : శ్రీ తడికమళ్ళ హరిప్రసాదరావు, శ్రీ మక్కపాటి వెంకటేశ్వరరావు, శ్రీ కాలే మస్తాన్ రావు, శ్రీ శింగోతు ఏడుకొండలు
జనరల్ బాడీ మెంబర్లు
శ్రీ కొల్లా దశపతిరావు, శ్రీ బాలు సుబ్బారావు, శ్రీ ముప్పూరి చంద్రశేఖర్, డా. చిన్ని హిమబిందు, డా. సూర పెంచల రెడ్డి, శ్రీ కోలగట్ల వెంకటేశ్వర రెడ్డి, శ్రీ కాళంరాజు రామకృష్ణ, శ్రీ వెన్నెల శ్రీనివాసరావు
శ్రీ వరదా ఓబులేసు, శ్రీ నల్లమల్లి కోటిసూర్యనారాయణ, శ్రీ అల్లమనేని నాగేశ్వరరావు, శ్రీ నారిపెద్ది గోపాలరావు, శ్రీ గుడిపూడి సుబ్బారావు, శ్రీ బత్తిన మహేష్, డా. కొమ్మి నరసింగరావు, శ్రీ చిలమకూరి వేంకట రామకృష్ణారావు
డా. గాలి లక్ష్మీసుధారాణి, శ్రీ పరుచూరి వెంకట రంగనాధం, శ్రీ చక్కా తిరువాయి కుమార్, శ్రీ పాబోలు ఈశ్వరయ్య, శ్రీ శిఖాకొల్లి సాంబశివరావు, శ్రీ రావినూతల రామప్రసాద్ (కళాశాల ఆడిటర్)
President : Sri Mandava Nageswara Rao
Secretary & Correspondent : Sri Pallapu Chenchu Ramaiah
Treasurer : Sri Condoor Rajesh
Vice President : Dr. L. Suneel Kumar Reddy
Joint Secretary : Dr. Abbaraju Amrutha Valli Devi
Principal : Sri K. Venkateswara Reddy

# ఎమ్మెల్యే కందుల తో కలిసి సీఎం సభావేదిక ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**మొదటి పేజి తరువాయి**

ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం మహిళలకు సంబంధించిన మీటింగ్ నిర్వహించేందుకు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణము, సౌజన్య ఫంక్షన్ హాల్ ను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసే సభలో మహిళలు ముఖ్యమంత్రితో ముఖాముఖిలో పాల్గొనాలని చెప్పారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నారాయణ రావు, సిఐ సుబ్బారావు, ఎస్ఐ లు సైదు బాబు, రాజమోహన్, అంకమ్మరావు, టీడీపీ నాయకులు పరమేశ్వర రెడ్డి, మొద్దు వెంకటరెడ్డి, తాళ్ళపల్లి సత్యనారాయణ, నాలి కొండయ్య యాదవ్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష ఫలితాలకు అనుగుణంగా ఎరువులు వాడాలి




## - సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ ఏ.డి.ఏ సుచరిత

అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 05): భూసార పరీక్ష ఫలితాలకు అనుగుణంగా ఎరువులు వాడాలని సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ ఏ.డి.ఏ సుచరిత తెలిపారు. బుధవారం మండలంలోని కొండేపల్లి, రామచంద్రపురం గ్రామాల యందు మండల వ్యవసాయ అధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులకు సబ్సిడీపై ఏపీ.ఎం.ఐ.పి స్కీం ద్వారా డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందుబాటులో కలవని తెలియజేశారు. అలాగే మే నెలలో రైతులు తమ పొలాల యందు లోతు దిక్కులు చేసుకోవాలని, తొలకరికి ముందే భూమి సారవంతంగా చేయుటకు పచ్చి రొట్టె ఎరువులు అయిన జీలుగ,జనుమ, పిల్లిపెసర సబ్సిడీపై అందుబాటులో ఉంటాయని రైతులకు తెలియజేశారు. కావున రైతులందరూ ఖచ్చితంగా పచ్చిరొట్ట విత్తనాలను వేసుకోవాలని,దీని ద్వారా 45 రోజుల పంట కాలంలో పంటను పొలంలోదుక్కి చేసుకున్న ఎడల మొక్కలకు పోషకాలు బాగా అంది పంట దిగుబడి పెరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు చేపట్టిన స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం ప్రాజెక్ట్ లో భాగంగా కొండేపల్లి గ్రామంలో ఒంగోలు సాయిల్ హెల్త్ ల్యాబ్ ఏ.డి.ఏ సుచరిత ఆధ్వర్యంలో భూసార పరీక్షలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ కొండేపల్లి గ్రామంలో రైతుల పొలంలో తీసిన 50 మట్టి శాంపిల్ ఫలితాలను రైతులందరికీ 12 పారామీటర్స్ విలువలు ఎంత శాతం ఉన్నాయో వివరించారుఅలాగే డీ.ఆర్.సి ఏవో శైలజ మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాలకు అనుగుణంగా ఎరువు వాడకం ఉండాలని, తద్వారా పెట్టుబడి తగ్గి దిగుబడి పెంచుకొనుటకు మంచిగా ఈ ఫలితాలు ఉపయోగపడతాయని ఆమె తెలియజేశారు. అలాగే కొండేపల్లి స్కూల్ హెచ్.ఎం టి. భారతి మాట్లాడుతూ ఈ స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం ద్వారా పిల్లలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఈ నేటి బాలలే రేపటి పౌరులు కావున భూమి యొక్క సారవంతం పై పిల్లలకు మంచి అవగాహన పెరుగుతుందని తెలియజేశారు.రైతులందరికీ సాయిల్ హెల్త్ కార్డు రిజల్ట్ పంపిణీ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో కొండేపల్లి, రామచంద్రాపురం గ్రామ వి.ఏ.ఏలు హైమావతి, ఖైరున్, రైతులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## వేసవి లో నీటి ఎద్దడి నివారణకు కదలిక









అగ్ని న్యూస్,తర్లుపాడు (మార్చి 05): మండలం లోని లక్ష్మక్కపల్లి, మేకలవారిపల్లి, సూరెపల్లి, జగన్నాథపురం లో నీటి ఎద్దడి ఎక్కువగా ఉందని వేసవి విడిది లో దాహార్తిని తీర్చేవారు ఎవరు అనే కథనానికి స్పందించిన ఇంచార్జ్ ఈపిఓఆర్డీ సుభాకర్ జగన్నాథపురం లో ఎస్ సి కాలనిలో కాలిపోయిన మోటార్ ని వెంటనే మార్చి బోరు కు నీరు వచ్చేల చర్యలు తీసుకున్నారు. సూరెపల్లి లో ఇంటింటికి నీటి కొళాయిలకు నీరు వచ్చేల పంచాయితీ కార్యదర్శి పిన్నిక గోపి, సర్పంచ్ నవ్య నీరు వచ్చేల ఏర్పాటు చర్యలు చేశారు. లక్ష్మక్కపల్లి గ్రామం, మేకలవారి పల్లి గ్రామం లో పంచాయితీ కార్యదర్శి బాలకృష్ణ నీటి సమస్యకు పరిష్కారం చూపారు. గ్రామ ప్రజలు అధికారుల తీరుకు హర్షం వ్యక్తం చేసారు.

## చారిత్రక సంపదకు చెదలు......!



### - రూపురేఖలు మారిపోయిన చారిత్రక సంపద....

### - పట్టించుకునే నాధుడే లేరా?

### - చరిత్రను భవిష్యత్తు తరాలకు తెలియజేయ వలసిందే...

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(మార్చి 05): యర్రగొండపాలెం అంటేనే చారిత్రక సంపదకు ఆనవాలుగా మారుతుంది. 16 వ శతాబ్దానికి చెందిన కృష్ణదేవరాయల కాలం నుండి ఈ ప్రాంతం చారిత్రక సంపదకు నిలయంగా మారింది.. నాటి చారిత్రక ఆనవాళ్లు నేటికీ కళ్ళకు కట్టినట్లుగా కనబడుతూనే ఉంటాయి.. ఇందులో ముఖ్యంగా చెప్పుకొని వలసింది కృష్ణదేవరాయల కాలంలో నిర్మితమైన మిల్లంపల్లి వేణుగోపాలస్వామి ఆలయంతో పాటు వెంకటాద్రి పాలెంలో వెలసిన చెన్నకేశవ స్వామి ఆలయం సైతం నేటికీ ప్రజలకు చారిత్రిక ప్రియులకు కనువిందు చేస్తుంది. అలాగే నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన ఆలాటం కోట పూర్తిగా నిర్వీర్యమైన కూడా ప్రస్తుతం నాటి రూపురేఖలు నేటికీ చెక్కుచెదరలేదు. వెంకటాద్రి పాలెం గ్రామంలో ఉన్న నాటు కోనేరు నేటికీ అలాగే కనువిందు చేస్తుంది. కానీ ఎర్రగొండపాలెం పట్టణంలో ఉన్న కోనేరు లు మాత్రం పూర్తిగా రూపు రేఖలు మారిపోయి ఉన్నాయి. పట్టణంలో ఈ నాలుగు చోట్ల కృష్ణదేవరాయల హయాంలో నాలుగు కోనేరు లు నిర్మితమై ఉన్నాయి. వాటిలో ఒకటి ప్రధాన రహదారిలో పూర్తిగా కనిపించకుండా పోయింది. మరొకటి గ్రంథాలయం ప్రాంతంలో ఉన్నా కూడా దానిని పూడ్చి వేశారు.. మరొకటి కొలుకుల వెళ్లే రహదారిలో ఉన్న కూడా అది కూడా పూర్తిగా నిరుపయోగంగా ఉంది.. ప్రస్తుతం పట్టణ నడిబొడ్డున గృహ సముదాయాల మధ్యలో నాటి కోనేరు నేడు రేపు అన్న రీతిలో చెత్తా చెదారాలకు ఆనవాలుగా మారింది. చుట్టుపక్కల ఉన్న ప్రజలు మొత్తం చారిత్రక సంపదను భద్రపరచవలసింది పోయి నాటి ఆనవాళ్ళను తమ గృహాల లోని వ్యర్థాలను వేసి దాని రూపురేఖలు మార్చడానికి ప్రయత్నిస్తున్నారు.. శతాబ్దాలుగా ఇలా జరుగుతున్న పట్టణ నడిబొడ్డున కోనేరు మాత్రం భవిష్యత్తు తరాలకు తన విలువను తెలియజేయడానికి నేటికి కళ్ళకు కట్టినట్టుగా కనపడుతుంది.. ఆ కోనేటి లో నాటి శిల్పకళ చాతుర్యంతో పాటు నాడు వినియోగించిన రాళ్లు నేటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయంటే నాటి నిర్మాణ పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.చుట్టుపక్కల ఉన్న గృహ యాజమాన్యం తమ గృహాల లోని వ్యర్థపు నీటిని సైతం కోనేటి లోకి సరఫరా చేస్తూ చారిత్రక సంపదకు చెదలు పట్టిస్తున్నారు... ఎవరైనా చారిత్రక సంపదని కాపాడాలని చూస్తారు కానీ ఇక్కడ ప్రజానీకం మాత్రం వాడితో మనకు పని లేదన్నట్లు ప్రవర్తిస్తున్నారని చారిత్రక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు... గతంలో సైతం ఈ కోనేటిని శుభ్రపరచడానికి కొందరు పోలీసులు చర్యలు చేపట్టి ఉన్నా కూడా వారిని సైతం అడ్డుకున్న ఘనత ఆ ప్రాంతంలోని గృహ యజమానులకు మాత్రమే దక్కింది.. వారు అడ్డుకొనడంతో నాడు అది నిలిచిపోయింది... ప్రజలకు కావాల్సింది నాటి పరిస్థితులు.ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి చారిత్రక సంపదను కాపాడాలని కోనేటిని శుభ్రపరిచి వినియోగంలోకి తేవాలని నాటి చారిత్రక వైభవాలను భవిష్యత్తు తరాలకు తెలియజేయాలని ప్రజానీకం కోరుతున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## నాటు సారా తయారీకి బెల్లం సరఫరా చేస్తే కఠిన చర్యలు




**- ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకటరెడ్డి**

అగ్ని న్యూస్,మార్కాపురం(మార్చి 05): నాటు సారా తయారు చేసే వారికి బెల్లం సరఫరా చేసిన ఎడల వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకటరెడ్డి తెలిపారు. ప్రభుత్వం నాటు సారాయి నిర్మూలనకు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా మార్కాపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం వెంకట రెడ్డి బుధవారం పట్టణంలోని హెూల్ సేల్ బెల్లం వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెూల్ సేల్ బెల్లం వ్యాపారస్తులు ప్రతి 15 రోజులకు ఒకసారి తమ వ్యాపారానికి సంబంధించిన క్రయ విక్రయాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ కి కచ్చితంగా ఇవ్వాలని, ప్రభుత్వ లక్ష్యమైన నాటు సారాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ వారి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## ఏపీ మారిటం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య జన్మదిన వేడుకలు



అగ్ని న్యూస్, ఒంగోలు (మార్చి 05): ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యను టిడిపి నాయకులు రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషాలు కలిసి శాలువా కప్పి, పూలమాలలు వేసి, బొకేలు అందించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని వారు కోరారు.

## ఇంజనీరింగ్ అసిస్టెంట్ ల పై పని భారం తగ్గించండి




**- కలెక్టర్ ను కోరిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ల సంఘ నాయకులు**

అగ్ని న్యూస్,మార్కాపురం(మార్చి 05): ఇంజనీరింగ్ అసిస్టెంట్ ల పై పని భారం తగ్గించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్ల సంఘ నాయకులు కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేసి కోరారు.గ్రామ సచివాలయంలో పని చేసే ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలైన పల్లె పండుగ , జల జీవన్ మిషన్ , హౌసింగ్ వంటి కార్యక్రమాలు అమలు పరచడంలో గ్రామ అభివృద్ధి లో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని,ఒకటికి 4 రకాల ఇంజనీరింగ్ శాఖల తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తూ తీవ్ర పని ఒత్తిడితో గురి అవుతున్నారని తెలిపారు. ఇటువంటి సమయంలో కొత్తగా మండల లెవెల్ హౌసింగ్ గోడౌన్ లకు గ్రామ స్థాయి ఉద్యోగులు అయిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను ఇన్చార్జి గా వ్యవహరించాలి అని అదనపు బాధ్యతలను అప్పగిస్తున్నారని తెలిపారు.రోజువారీ పనులకు తోడు ఈ మండల స్థాయి హౌసింగ్ గోడౌన్ ఇన్చార్జి చేయాలి అంటే మరింత పని భారం పడుతుంది అని సదరు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారని,తమకు మండల లెవెల్ హౌసింగ్ గోడౌన్ ఇన్చార్జి డ్యూటీ ల నుండి మినహాయింపు ఇప్పించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్ల సంఘ నాయకులు కలెక్టర్ కు విన్నవించుకున్నారు . ఈ కార్యమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పి వి శివ సూర్య తేజ, జిల్లా కోశాధికారి డి.రాజశేఖర్ , జిల్లా సభ్యులు, తదితర ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## పొగాకు కు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు



- రెండు లక్షలు నష్టం
- ప్రభుత్వమే ఆదుకోవాలి
- బాధిత రైతు మూల శ్రీనివాసరెడ్డి



అగ్ని న్యూస్,పెద్దారవీడు (మార్చి 05): మండల పరిధిలోని బి చేర్లో పల్లె గ్రామానికి చెందిన రైతు మూల శ్రీనివాసరెడ్డికి చెందిన మూడు ఎకరాల పొగాకు పంట బుధవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో దగ్ధం అయ్యింది. పంట కోసి పొగాకును ఎండబెట్టే క్రమంలో పొగాకు నిలువ చేసుకోవడానికి ఓ షెడ్డు ఏర్పాటు చేసుకుని అందులో నిలువ ఉంచాడు. ఈ క్రమంలో రైతు మూల శ్రీనివాసుల రెడ్డి కి చెందిన పొగాకుకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో పొగాకు మొత్తం కాలి బూడిదైంది. ఒక్క రూపాయి కూడా చేతతికందకుండా రైతు నష్టపోయాడు. ఘటనకు సంబంధించి రెండు లక్షల నష్టం వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. రైతు మూల శ్రీనివాస రెడ్డి గతంలో పొలంలో బోర్లు వేసి నీరు పడక నష్టం వచ్చి రెండు ఎకరాలు భూమిని అమ్ముకున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఘటన జరగడంతో మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా బాధిత రైతు పరిస్థితి అయింది. ప్రభుత్వం పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# కేంద్ర మంత్రి నితిన్ గడ్గరి తో సిఎం చంద్రబాబు భేటీ



(అగ్ని ప్రతినిధి, న్యూఢిల్లీ)

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తో బుధవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్లో పెండింగ్ ప్రాజెక్టుల నిధులు, కొత్త ప్రాజెక్టుల విషయాలపై గడ్కరీ తో చర్చించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టిడిపి ఎంపీలు, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు.







# అన్నార్తుల ఆకలి తీర్చడమే కాశి నాయన ఆశయం



## - ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి

అగ్ని న్యూస్,గిద్దలూరు(మార్చి 05): పట్టణంలోని నరవ రోడ్డు కాశిరెడ్డి కుంట నందు ఉన్న భగవాన్ కాశిరెడ్డి నాయన ఆలయము నందు ప్రతి బుధవారం భోజన సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక బాలికల హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగ భూషణరెడ్డి దంపతులు భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. భోజనానికి 6,500 శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన సేవాశ్రమ అన్న వితరణ తాత్కాలిక కమిటీకి అందించారని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి తెలిపారు. కాశి నాయన తిరుగుతున్న సమయంలో అన్నార్తులకు ఆకలి తీర్చాలనే ఆశయం కాశి నాయన దని గిద్దలూరు లో ఎక్కువ తిరిగే వారని కమిటీ వారు తెలిపారు. అలాగే ఇప్పుడు కాశి నాయన దేవాలయంలో దాతల సహకారంతో ప్రతి బుధవారం భోజనం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నాగ భూషణరెడ్డి దంపతులకు కమిటి వారు ధన్యవాదములు తెలిపారు. దాతలు సహకరించాలని బి యస్ నారాయణరెడ్డి కోరారు.



## బాల్యదశ ప్రారంభం లోనే జాగ్రత్తలు అవసరం



### - సూపర్వైజర్ నాగ చెంచులక్ష్మి

అగ్ని న్యూస్, కంభం రూరల్ (మార్చి 05):

బాల్యదశ ప్రారంభం లో పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఐసీడిఎస్ సూపర్వైజర్ నాగ చెంచులక్ష్మి అన్నారు. మండలంలోని ఎర్రబాలెం అంగన్వాడి కేంద్రంలో బుధ వారం ఈ సి సి ఈ (ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ మరియు ఎడ్యుకేషన్) డే సందర్భంగా కమ్యూనిటీ బేస్ ఈవెంట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అక్షరా భ్యాసం,అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించి సందడి చేశారు. శిశువుల ఎత్తు, బరువును తూచి ఆహార అరోగ్య సూత్రాలను వివరించారు. ప్రాథమిక దశలో గర్భ వతుల ఆహ్వానం, ప్రజారోగ్యం తదితర కార్యక్రమాలపై మహిళల్లో అవగాహన కలి గించారు. బాలికా సంరక్షణ,బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కలిగిస్తూ సం తకాల సేకరణ చేశారు. అనంతరం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులలో ఒ త్తిడిని తగ్గించే చిట్కాలను తెలియజేస్తూ, బాలికా విద్య అవశ్యకతను వివారించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ లో ఆటపాటలతో కూడిన విద్య



అగ్ని న్యూస్,మార్కాపురం(మార్చి 05) :పట్టణం లోని సెంటర్ నం. 46 అంగన్వా డీ కేంద్రం లో ఎర్లీ చైల్హుడ్ కేర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం జరిగినది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ 3 నుండి 5 సంవత్సరాల పిల్లలనుఅంగన్వాడీ కి పంపించాలని, ఇక్కడ ఆట, పాటలతో కూడిన విద్య అందించడం జరుగుతుంద ని చెప్పారు. బంగారు బాల్యం గురించి,చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమం కి అంగ న్వాడీ కార్యకర్త కె. వి.లక్ష్మి నారాయణమ్మ, ఆయా మాధవిగర్భవతులు, బాలింతలు, తల్లులు హాజరైనారు.



# సహిత విద్య తో దివ్యాంగులకు మెరుగైన జీవనం

## - ఎంఈవో శ్రీనివాసులు.



అగ్ని న్యూస్,కంభం (మార్చి 05):

ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ దివ్యాంగులకు మెరుగైన జీవనాన్ని అందిస్తుందని, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి ఉపయుక్తంగా ఉంటుందని ఎంఈఓ-2 టి.శ్రీనివాసులు అన్నారు.బుధవారం స్థానిక బోర్డు స్కూల్లోని భవిత కేంద్రాన్ని ఎంఈఓ-2 ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను, రికార్డులను, బోధనోపకరణాలను విద్యార్థుల హాజరును, పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కేంద్రంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీని పరిశీలించారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాలను రుచి చూసి నిర్వాహకులను ప్రశంసించారు. కార్యక్రమంలో సిఆర్పీ మురళీమోహన్, ప్రధానోపాధ్యాయుడు వి.వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయురాలు ఖుర్షీద్ తమీన్ , ఫిజియో థెరపిస్ట్ సంధ్య, ఐ ఈ ఆర్పి లు అరుణ్ కుమార్,ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# డిఎస్పీ నాగరాజు ను కలిసిన రెడ్ క్రాస్ సొసైటీ మెంబర్ శ్రీనివాస్ రెడ్డి

అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 05): ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జికూటివ్‌మెంబరు, మానవత స్వచ్ఛంద సేవాసంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి, స్థానిక డిఎస్పీ నాగరాజు ను కలిసి, మార్కాపురం సబ్ డివిజన్ పరధిలో వున్న యర్రగొండపాలెం,కంభం మరియు దోర్నాల మండలాల పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న "మానవత స్వచ్ఛంద సేవాసంస్థ"శాఖలకు తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆంధ్ర రాష్ట్రంలో 126 శాఖలతో, 95 వేల వ ంందిసభ్యులతో అనేక సేవా కార్యక్రమాలతో ప్రజలకు సేవజేస్తూ అందరి అభిమానాన్ని చూరగొంటున్న సంస్థ మన మానవత స్వచ్ఛంద సేవా సంస్థని కపురం శ్రీనివాస రెడ్డి తెలిపారు.ఈ సంస్థ, చివరి మజిలీలలో అనాధ వృద్ధులకు,దిక్కులేని శవాల దహన సంస్కారాలకు సహాయ సహకారాలను దించడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యం అని అన్నారు."దుఃఖ సమయంలో వున్న వారికి, వారి చివరి కన్నీటి బొట్టునైనా ఆపగలిగే ప్రయత్నమే"ఈ సంస్థ మహోన్నతమైన లక్ష్యమని డీఎస్పీ కి కపురం శ్రీనివాస రెడ్డి తెలిపారు.



తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

V GROW
DEVELOPERS

# సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు



60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం

## సిరి క్షేత్రం

లో పెట్టుబడి తో..

## మీ పిల్లల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి

**+91 9111 822 822**

కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)